


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 129 పేజీలు : 8




శుక్రవారం17-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడులు

**-కర్నూలు సభలో ప్రధాని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు**



కర్నూల్ (ప్రశ్న న్యూస్) ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు.

**మోదీ 21వ శతాబ్దపు నేత**

ప్రధాని నరేంద్ర మోదీని '21వ శతాబ్దపు నేత'గా అభివర్ణించిన చంద్రబాబు,

మిగతా 2లో

## నా సమస్యను పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు



**-మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసిన కొండా సురేఖ**

**-తన విషయంలో జరుగుతున్న పరిణామాలను వారికి తెలిపిన కొండా సురేఖ**

**-సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్న మంత్రి**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లను కలిసి బుధవారం రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలను వారికి వివరించారు. గత కొంతకాలంగా తన విషయంలో జరుగుతున్న అంశాలను

మిగతా 2లో

# పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండి

**- రేవంత్ సర్కార్‌కు సుప్రీం కోర్టు ఆదేశం**

**-స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత**

**-50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం**

**-పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన**

**-హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊహించని షాక్ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు అమలు చేసేందుకు ఉద్దేశించిన జీవో నంబర్ 9 పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పాత పద్ధతిలోనే ఎన్నికలకువెళ్లాలని సూచించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ కొనసాగుతున్నందున అవసరమైతే 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ ప్రభుత్వాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పిటిషన్ వివరాల్లోకి వెళితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో నంబర్ 9ను జారీ చేసింది. అయితే, ఈ జీవోపై కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించి ఉన్నాయని అలాగే సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' (వెనుకబాటుతనం, జనాభా వివరాలు, 5 0 శాతం పరిమితి) ప్రమాణాలను పాటించలేదనే కారణంతో హైకోర్టు దీనిపై స్టే విధించింది. హైకోర్టు స్టే కారణంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.

హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ జీవో నంబర్ 9 ఆధారంగా స్థానిక ఎన్నికలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ గురువారం వాదనలు వినిపించారు. వాదలను విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పునరుద్ఘాటిస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితికి లోబడి మాత్రమే ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరగుతున్న విషయాన్ని గుర్తు చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.



## గుజరాత్ రాజకీయాల్లో కీలక మలుపు

**-సీఎం మినహా అందరూ రాజీనామా**

గాంధీ నగర్ (ప్రశ్న న్యూస్)గుజరాత్‌లో రాజకీయం మారుతోంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తప్ప మిగిలిన 16 మంత్రులు తమ పదవుల నుంచి రాజీనామా చేశారు. మంత్రులందర్నీ కొత్త వారిని నియమించనున్నారు. దీపావళి పండుగకు ముందే జరిగే ఈ విస్తరణలో కొత్త ముఖాలు, యువ నాయకులు, ప్రాంతీయ-సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జగదీష్ విశ్వకర్మ సూచనల మేరకు జరిగిన ఈ 'నో రిపీట్' విధానం, 2027 అసెంబ్లీ ఎన్నికలు, లోకల్ బాడీ పోల్స్‌కు ముందుగా పార్టీ బలాన్ని పెంచే ఉద్దేశ్యంతో జరుగుతోంది. గురువారం ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో కేంద్ర నాయకత్వ సూచనలు అమలు చేస్తూ, మంత్రులు తమ రాజీనామాలు సమర్పించారు. ముఖ్యమంత్రి పటేల్ ఈ రాజీనామాలు అంగీకరించి, గవర్నర్ అచార్య దేవ్రవ్రత్‌కు అందించారు. ప్రస్తుత మంత్రివర్గం ముఖ్యమంత్రి సహా 17 మందితో ఉన్నారు. గుజరాత్ చరిత్రలో అతి చిన్న మంత్రివర్గంగా ఉంది. 182 సభ్యుల శాసనసభ పరిధిలో 27 మంది వరకు మంత్రులు ఉండవచ్చు. కొత్త మంత్రులు శుక్రవారం రాజ్ భవన్ లో ప్రమాణం చేసే అవకాశం ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, యూనియన్ హోం మంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సీ.ఆర్. పాటిల్, ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ వంటి సీనియర్ నేతలు హాజరవుతారు. నడ్డా గురువారం సాయంత్రం గుజరాత్‌కు చేరుకుని, ముఖ్యమంత్రి, ఇతర నేతలతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సారి 22 నుంచి 27 మందికి మంత్రులకు

మిగతా 2లో



## డిసెంబర్ 1 నుండి ప్రజాపాలన ఉత్సవాలు

**-మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కేబినెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం చేసింది. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది.

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మెట్రో 2ఏ, 2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ

మిగతా 2లో

## గత ప్రభుత్వం ఏపీని నాశనం చేసింది



**-ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామన్న చంద్రబాబు**

**-పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని వెల్లడి**

**-ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం**

2



2

## కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట

**మరణశిక్ష ఆదేశంలో మార్పు**

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై ఇప్పుడేం చేయలేం

**-కీలక వ్యాఖ్యలు చేసిన హైకోర్టు**



2లో

## 18న బీసీ సంఘాల బంద్‌కు మద్దతు

**-బీసీ రిజర్వేషన్లపై తాము వెనక్కి తగ్గేది లేదన్న టీపీసీసీ చీఫ్**



2లో

## అమీర్‌పేట వరద కష్టాలకు చెక్

**-హైడ్రా ప్రత్యేక ఆపరేషన్**



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక



# గత ప్రభుత్వం ఏపీని నాశనం చేసింది

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయం ఆంధ్రప్రదేశ్ అని ప్రధాని మోదీ కర్నూలులో అన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభలో ప్రసంగించారు. గత ప్రభుత్వం ఏపీని నాశనం చేసిందన్నారు. చంద్రబాబు, పవన్ రూపంలో ఏపీకి శక్తివంతమైన నాయకత్వం ఉంది, కేంద్రం నుంచి కూడా సహకారం అందిస్తున్నామన్నారు. 16 నెలల్లో అభివృద్ధి డబుల్ ఇంజిన్‌లా దూసుకుపోతోందని అభివృద్ధికి ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తున్నాయన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా నిలుస్తామన్నారు. చంద్రబాబు చెప్పినట్టు 21వ శతాబ్దం భారతావనిదే రోడ్లు, రైల్వేలతో కనెక్టివిటీ పెంచుతున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 16 నెలల్లో ఏపీలో అభివృద్ధి దూసుకుపోతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏపీని నాశనం చేసింది ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖచిత్రం మారుతుందని పేర్కొన్నారు.

ద్వాదశజ్యోతిర్లింగాలలో మొదటిది గుజరాత్ సోమనాధ్ ఆలయం ఉంది. అక్కడే నేను పుట్టాను. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిది ఇప్పుడు ఇక్కడికి వచ్చి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నాను. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించి ఆయనకు అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి భారత్ వికసిత్ భారత్ గా తయారవుతుంది. 21 వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది అవుతుంది. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశాం. ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయన్నారు. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి, తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోందననారు. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. 20 వేల సిలిండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించామని గుర్తు చేశారు. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ వేగాన్ని మరింతగా పెంచుతుందన్నారు.

భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ చెప్పారు. డేటా సెంటర్,ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుందన్నారు.

విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం ఏపీ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ కూడా అభివృద్ధి అంతే అవసరమన్నారు. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి, పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి -ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ ను చూస్తున్నాయన్నారు. భారత్ లో ఉత్పత్తి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటోంది ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారిందన్నారు.

# డిసెంబర్ 1 నుండి ప్రజాపాలన ఉత్సవాలు

మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై సుదీర్ఘంగా చర్చించింది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సీఎస్ ఛైర్మన్‌గా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎంఏయూడీ కార్యదర్శి, లా సెక్రెటరీ, మెట్రో రైలు ఎండీ, అర్బన్ ట్రాన్స్పోర్ట్ అడ్వయిజర్ అధికారుల కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారుల కమిటీ తమ రిపోర్టును కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తుంది. కేబినేట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది.

**మరింత ధాన్యం సేకరణకు ప్రత్యేక చర్యలు**

ఈ వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది మంత్రివర్గం. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించిందని మరో 15 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానాకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది.

**మూడు అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు అంగీకారం**

ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని.. ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్రంలో కొత్తగా మూడు అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుజూర్ నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కేబినెట్ తీర్మానం చేసింది.

**ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలు**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తైన సందర్భంగా ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్మార్ మార్కెట్ యార్డ్ కు పది ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామన్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడులు

ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న మోదీకి అభినందనలు తెలిపారు. తాను ఎందరో ప్రధానులను చూశానని, కానీ మోదీలా విశ్రాంతి లేకుండా అంకితభావంతో పనిచేసే ప్రగతిశీల నేతను చూడలేదని అన్నారు. "సరైన సమయంలో, సరైన చోట, సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

మోదీ సంకల్పం వల్లే 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, 'వికసిత్ భారత్' లక్ష్యంతో 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సైనికపరంగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు.

**జీఎస్టీ 2.0తో ప్రజలకు సూపర్ సేవింగ్స్**

'ఒకే దేశం %-% ఒకే పన్ను %-% ఒకే మార్కెట్' నినాదంతో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానంలో చేపట్టిన తాజా సంస్కరణలు చారిత్రాత్మకమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ 2.0తో దేశంలోని 99 శాతం వస్తువులు 0 నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ పన్ను తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. "ఈ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అవుతుంది. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు, కార్మికులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోంది," అని చంద్రబాబు పేర్కొన్నారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ సంస్కరణలను పండుగలా నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 98 వేల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 'బచత్ ఉత్సవ్' కాస్తా ఇప్పుడు ప్రజల 'భరోసా ఉత్సవ్'గా మారిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**కేంద్రం అండతో రాష్ట్రం ప్రగతి పథంలో**

డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి కలుగుతున్న ప్రయోజనాలను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే 'సూపర్ హిట్' అయ్యాయని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. కేంద్రం అండతోనే అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వదేశీ' మంత్రం బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని, సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు, చిప్‌ల నుంచి షిప్‌ల వరకు ఏపీలోనే తయారు చేసేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు.

**రాయలసీమకు హైకోర్టు బెంచ్.. పెట్టుబడుల వెల్లువ**

రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ డేటా హబ్, నెల్లూరులో బీపీసీఎల్ రిఫైనరీ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఇక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ల తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు గుర్తుచేశారు. బీహార్‌లో జరగబోయే ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) యెమెన్‌లో హత్య కేసులో మరణశిక్ష పడి, పదేళ్లుగా జైలు జీవితం గడుపుతున్న కేరళ నర్సు నిమిష ప్రియా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె ఉరిశిక్ష ఆదేశాన్ని యెమెన్ అధికారులు తాత్కాలికంగా మార్పు చేశారు. మరోవైపు, ఆమెను కాపాడి స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరమైన చర్చలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా యెమెన్ అధికారులతో సంప్రదింపులు జరిపేందుకు కొత్త మధ్యవర్తిని నియమించినట్టు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. గురువారం సుప్రీంకోర్టులో ఈ కేసుకు సంబంధించిన విచారణ జరిగింది. 'సేవ్ నిమిష ప్రియా ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను కోర్టుకు సమర్పించింది. నిమిష ప్రియా తరఫు న్యాయవాది మాట్లాడుతూ, "నిమిష మరణశిక్ష ఆదేశం తాత్కాలికంగా మార్చబడింది" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను వచ్చే ఏడాది జనవరికి వాయిదా వేయాలని కోరగా, సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. అవసరమైతే ముందుగా కూడా విచారణకు అభ్యర్థించవచ్చని సూచించింది.

**ఏమిటీ కేసు?**

కేరళకు చెందిన నిమిష ప్రియా 2011లో నర్సుగా యెమెన్‌కు వెళ్లింది. 2015లో స్థానిక పౌరుడైన తలాల్ అబ్దో మహ్దీ భాగస్వామ్యంతో సనా నగరంలో ఒక క్లినిక్ ప్రారంభించింది. అయితే, తలాల్ నకిలీ వివాహ పత్రాలు సృష్టించి తనను భార్యగా చెప్పుకుంటూ శారీరకంగా, మానసికంగా హింసించేవాడని నిమిష ఆరోపించింది. తన పాస్‌పోర్టును, ఆదాయాన్ని లాక్కుని వేధించాడని ఆమె తెలిపింది. అతని బారి నుంచి తప్పించుకుని పాస్‌పోర్ట్ తిరిగి పొందేందుకు, 2017లో అతనికి మత్తుమందు ఇచ్చింది. కానీ, డోస్ ఎక్కువ కావడంతో తలాల్ మరణించాడు. ఈ హత్య కేసులో యెమెన్ పోలీసులు నిమిషాను అరెస్టు చేశారు. విచారణ జరిపిన స్థానిక కోర్టు 2020లో ఆమెకు మరణశిక్ష విధించింది. హైకోర్టు, సుప్రీంకోర్టులో ఆమె చేసుకున్న అప్పీళ్లు తిరస్కరణకు గురయ్యాయి. చివరికి 2024లో యెమెన్ అధ్యక్షుడు కూడా మరణశిక్షను ఆమోదించడంతో ఆమె భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తాజా పరిణామాలతో నిమిష ప్రియా కుటుంబ సభ్యులు, ఆమెను కాపాడటానికి ప్రయత్నిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఊపిరి పీల్చుకున్నాయి.

# అమీర్‌పేట వరద కష్టాలకు చెక్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట వాసులకు ఏళ్లుగా వర్షాకాలంలో ఎదురయ్యే వరద కష్టాలకు ఈ ఏడాది తెరపడింది. హైదరాబాద్ రెయిన్‌వాటర్ డ్రైనేజీ అడ్మినిస్ట్రేషన్ (హైడ్రా) చేపట్టిన నాలాల పూడికతీత పనులు సత్ఫలితాలనిచ్చాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం అమీర్‌పేటలో పర్యటించి, జరుగుతున్న పనులను పరిశీలించారు. జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, మధురానగర్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు అమీర్‌పేట వద్ద నిలిచిపోవడంతో ఏటా ప్రధాన రహదారి నడుం లోతు నీటిలో మునిగిపోయేది. దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, పరుపులు, దిండ్లతో ఇక్కడి 6 ప్రధాన పైపులైన్లు పూర్తిగా మూసుకుపోవడమే దీనికి కారణమని అధికారులు గుర్తించారు.

హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ విభాగాల సమన్వయంతో ఈ పూడికతీత పనులను చేపట్టారు. ఇప్పటివరకు 45 ట్రక్కుల పూడికను తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ అమీర్‌పేటలో అనుసరించిన విధానం నగరంలోని అనేక ముంపు ప్రాంతాలకు ఒక నమూనా అని తెలిపారు. ఇదే మాదిరిగా నగరవ్యాప్తంగా కల్వర్టులు, పైపులైన్లలో పూడిక తొలగిస్తే వరద సమస్యను చాలా వరకు అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గాయత్రీ నగర్ ప్రాంతంలో మిగిలిన పైపులైన్ల పనులను కూడా వేగంగా పూర్తి చేసి, వచ్చే వర్షాకాలానికి ముంపు సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 3 పైపులైన్లు అందుబాటులోకి రావడంతో ఈసారి 10 సెంటీమీటర్ల వర్షం పడినా నీరు నిలవలేదని అధికారులు కమిషనర్‌కు వివరించారు. మిగిలిన 3 లైన్ల పనులు కూడా పూర్తయితే 15 సెంటీమీటర్ల వర్షపాతాన్ని కూడా తట్టుకునే సామర్థ్యం వస్తుందని వారు తెలిపారు. హైడ్రా చేపట్టిన పనులపై స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుజరాత్ రాజకీయాల్లో కీలక మలుపు

అవకాశం కల్పించనున్నారు. ఈ మార్పులో యువత్వం, ఓబీసీ-పాతిదార్ సమతుల్యత, సౌరాష్ట్ర-ఉత్తర గుజరాత్ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. రవీంద్ర జడేజా భార్య, జామ్‌నగర్ ఎమ్ఎల్ఏ రీవా జడేజాకు కేబినెట్ ర్యాంక్‌కు ప్రమోషన్ ఇవ్వనున్నారని అంటున్నారు. 2027 అసెంబ్లీ ఎన్నికలు, మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీ ఎన్నికలు ఉన్న సమయంలో ఈ మార్పు కీలకంగా మారింది.

## చందానగర్‌లో అధికారులను బెదిరించిన బిల్డర్

**'జనం కోసం' ఫిర్యాదు**

**అక్రమ నిర్మాణం పట్ల అధికారులు నిర్బంధంగా మారిన ఘటన**



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ పిజెఆర్ స్టేడియం రోడ్డులోని ప్లాట్ నంబర్ 457 ఎం ఐ జి చందానగర్ హుడా, సర్వే నంబర్ 366 వద్ద అనుమతులు లేకుండా జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ప్రజల తరఫున 'జనం కోసం' సంస్థ ఈ అక్రమ నిర్మాణంపై వాట్సాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు సైట్‌ను పరిశీలించడానికి వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్ చేత దుర్భాషలాడింపులు, తీవ్ర బెదిరింపులు ఎదుర్కోవాల్సి వచ్చిందని సమాచారం.అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న బిల్డర్ ప్రవర్తన పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై 'జనం కోసం' రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కమిషనర్, జోన్ కమిషనర్‌లకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.డిప్యూటీ కమిషనర్ ఈ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలిస్తానని, సంబంధిత అధికారులకు అవసరమైన రక్షణ, మార్గదర్శకాలు ఇవ్వాలని హామీ ఇచ్చారు. చందానగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలలో ఆందోళన నెలకొంది. 'జనం కోసం' సంస్థ ఈ తరహా అక్రమాలపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగిస్తుందని భాస్కరరెడ్డి తెలిపారు.

## నా సమస్యను పరిష్కరిస్తామని

## పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు

ఆమె వారికి తెలియజేశారు. భేటీ అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తన సమస్యను పరిష్కరించడానికి పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని తెలిపారు. వారు ఈ విషయాన్ని పరిష్కరిస్తామని చెప్పారని, కాబట్టి మిగిలిన విషయాలను వారే చూసుకుంటారనే నమ్మకంతో ఉన్నానని అన్నారు.గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని కొండా సురేఖ మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌లకు వివరించినట్లు తెలుస్తోంది. తనను ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఫిర్యాదు చేశారు. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలను, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలను ఆమె తెలియజేశారు.సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను బెదిరిస్తున్నారనే ఆరోపణలతో మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో సుమంత్ ఉన్నారన్న సమాచారంతో సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో సుస్మిత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలపై విమర్శలు చేశారు.

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లుపై ఇప్పుడేం చేయలేం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధం లేని 12 వేలకు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని అన్నారు.

ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని, కానీ అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలియజేశారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సమయంలో పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుబట్టారు. కాబట్టి ఆ పిటిషన్ విచారణార్హం కాదని కోర్టుకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్లపై విచారణ ముగించినట్లు తెలిపింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ తెలిపినందున ప్రత్యేక ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది.

## 18న బీసీ సంఘాల బంద్‌కు మద్దతు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 18న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ పార్టీ వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. బంద్ నేపథ్యంలో బీసీ సంఘాల నేతలతో ఆయన గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌కు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, బయట మాత్రం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తర్వాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆమెతో స్వయంగా మాట్లాడతానని తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడో కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 అక్టోబర్2025

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు చెప్యాల వందన ఎంపిక



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కౌడిపల్లి రాష్ట్రస్థాయి అండర్ 14 యోగ పోటీలకు మండల పరిధి సదాశివ పల్లి గ్రామానికి చెందిన చెప్యాల వందన ఎంపికైంది ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఆమె పాల్గొన నుందివందన ప్రస్తుతం నర్సాపూర్ లో శ్రీ వాత్సల్ గురుకుల్ పాఠశాలలో ఏడవ తరగతి అభ్యసిస్తుంది కాగా ఇటీవల ఇంటర్ స్కూల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 , స్వామి వివేకానంద స్కూల్ ఆఫ్ యోగ రంగారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో నిర్వహించినఛాంపియన్ షిప్ 2025 ఎస్ జి ఎఫ్ ( స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ జోన్ ) అండర్ 14 విభాగంలో వందన పాల్గొని రజిత ( సిల్వర్ ) పథకం సాధించింది దీంతో వందన ను రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. పాఠశాల చైర్మన్ కే సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ బాలజ్యోతి వందన ను అభినందించారు.వందన భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని శ్రీవాత్సల్ గదింతో చిన్నారి వందనను గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## స్వాతి-ఉదయ్ చందుల నిచ్చితార్థ వేడుక..!!

**- నూతన దంపతులను అసీర్వదించిన యల్లంకి సత్యనారాయణ, గిరిబాబు**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 16: మండలం కేంద్రంలో ఎ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జూలూరుపాడు మండల భోజ్యతండా పంచాయతీలో రాజారావుపేట గ్రామానికి చెందిన నూతి నరసింహారావు - అరుణ దంపతుల కుమార్తె స్వాతి–ఉదయ్ చందుల నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోలుదాస్ క్రిష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు కృష్ణ భూక్యా దేవిలాల్, నూతి నరసింహారావు, నూతి శేషయ్య, బుడిగ రామారావు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నెకంటి సతీష్..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 16: మండలం కేంద్రంలో ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జూలూరుపాడు మండలం భోజ్యతండా పంచాయతీలో రాజారావుపేట గ్రామానికి చెందిన నూతి నరసింహారావు - అరుణ దంపతుల కుమార్తె స్వాతి–ఉదయ్ చందుల నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష కూమార్. ఈ కార్యక్రమంలో పాపకొల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి రాంబాబు, జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకుమల్లి నవీన్ కుమార్, నూతి శేషయ్య, యట సురేంద్ర బాబు, చౌడ%శీ% లక్ష్మీ నారాయణ,సోబ్బని లాలయ్య,కంచిపోగు రాజేశేఖర్, మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు లోతక్షణమే ప్రవేశపెట్టాలి



తార్నాక(ప్రశ్న న్యూస్)42% బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభలలో తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని తెలిసినప్పటికీ పార్లమెంటులో బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పై ఒత్తిడి చేయలేదని మండిపడ్డారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లుని ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని జంగయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బీసీల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు రవి.నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర, నిఖిల్, శరత్ గౌడ్, ప్రసాద్, భాను, వెంకట్, ప్రణయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రగతిశీల భావాజాలం కలిగిన వ్యక్తి విష్ణు..!!

**- విష్ణుమూర్తి సంస్కరణ సభకు హాజరై నివాళులార్పించిన కూనంనేని..**

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) జూలూరుపాడు మండలంలో విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్లో విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించిన ధైర్యశాలి, విష్ణుమూర్తి మరణం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు గురువారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం సంస్మరణ సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు వృత్తిలో కష్టాలు ఎదురైనా ఎప్పుడూ నవ్వుతూ ధైర్యంగా ముందుకు సాగిన వ్యక్తి తన సహజ స్వభావం వల్ల సర్వీస్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ధైర్యంగా ముందుకు సాగే ధైర్యశాలి విష్ణుమూర్తి అని , పేద ప్రజల పట్ల తన వంతు సహాయ సహకారాలు అందించే వ్యక్తి విష్ణుమూర్తి అని వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, షేక్ చాంద్ పాషా సిరిపురపు వెంకటేశ్వర్లు, పొనేకంటి వెంకటేశ్వర్లు



వల మల్ల సామేలు, కిలారి ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య గుండె పిన్ని మధు కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని



తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ వో లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు,

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, నిజంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. సృజన కి సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు.స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లు గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1-5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్-100



కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చినCCTNS-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, TS-COP, HRMS, ఈ-సాక్ష్య, టెక్ డాటం, iRAD దర్పణ్, CEIR, సైబర్ క్రైమ్ టూల్స్, CDR, CEIR పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకుని, ఉన్నత చదువులు చదివిస్తున్న సిబ్బందిని అభినందించారు. విదుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్ , రామాయంపేట్ సీఐ శ్రీ వెంకట రాజా గౌడ్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి బంద్ కు సగర సంఘం మద్దతు

**42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదు**

**సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర**

గచ్చిబౌలి(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలునిచ్చారు. 42




శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, సగర సంఘం నాయకులు కేపీ వెంకటేష్ సగర, ఖాజా సగర, రాజు సగర, కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 అక్టోబర్2025

## 108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం..!!

**- 108సిబ్బందిని అభినందించిన గ్రామ ప్రజలు..**



తల్లాడ, అక్టోబర్ 16 (ప్రశ్నన్యూస్) : మండల పరిధిలో కుర్నవల్లి గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఇనపనూరి రమ్య కొరకు  ఆశా కార్యకర్త 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తల్లాడ 108 సిబ్బంది ఈఎంటి ( ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ). నల్లగట్ల రామారావు. పైలట్ ముళ్లపాటి నరసింహారావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అర్ధరాత్రి సమయంలో సైతం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్. ప్రోగ్రామ్ మేనేజర్ పాటి.శివకుమార్ స్వామి పర్యవేక్షణలో నిరంతరం అందుబాటులో ఉన్నాము అని నిరూపించిన తల్లాడ.108 సిబ్బంది . తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన ఇనపనూరి రమ్య  22 సంవత్సరాలు. భర్త రమేష్. కుర్నవల్లి నుండి కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా  మార్గం మధ్యలో మూడవ కాన్పులో అంబులెన్స్ లోనే కాన్పు జరిగింది. పాప జన్మించింది. ఉమ్మనీరు తక్కువ ఉందని మెడ చుట్టూ బొడ్డుతాడు రెండుసార్లు చుట్టుకుపోయింది అని స్కానింగ్ లో ఉండటం వల్ల ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు. ఎంతో చాకచక్యంగా అనుభవంతో 108 కాల్ సెంటర్ లో ఉన్న డాక్టర్ల సూచనలతో క్షేమంగా డెలివరీ చేసిన 108 సిబ్బంది. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 అంబులెన్స్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండటం వల్ల ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్ , ని పలువురు అభినందించారు..

## ఈనెల 18న తెలంగాణ బంద్ కు ఎస్సీ,ఎస్టీ విద్యార్థి బహుజన సంఘాల మద్దతు



తార్నాక(ప్రశ్న న్యూస్)ఈనెల 18న  తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ కు మద్దతుగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి మరియు బహుజన సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని  బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు.బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.బీసీల ఆత్మభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఈరెంటి విజయ మాదిగ ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, గద్దల అంజిబాబు ఓయు జెఏసి, నూకమల్ల వీరస్వామి మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు టిఎంఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్, నామ సైదులు, హంస ఓయూ అధ్యక్షులు జి నర్సింహులు, ఎమ్మెస్ ఎఫ్.టి రాష్ట్ర అధ్యక్షులు డి సంజీవ, ఎంఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్, సాయి, రవికిరణ్, బాలకృష్ణ, రవీందర్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప యూనిఫామ్స్ అందించిన

**ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త**





మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) శివంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల114మంది విద్యార్థిని,విద్యార్థులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి ఏకరూప  యూనిఫామ్స్ (దుస్తులు)అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బా మహేష్ కు కళాశాల ప్రిన్సిపల్ శైలజ  విన్నపు  మేరకు కళాశాలకు డెస్కు ల్యాప్టాప్ త్వరలో అందిస్తానని  తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటదని తెలపడం జరిగింది. కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాలో మంచి ర్యాంకులు తీసుకురావాలని కోరారు శివంపేట  కళాశాలకు పేరు వచ్చేలా కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజా రమణగౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,స్థానిక సర్పంచ్ తాజా మాజీ పత్రాలశ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీ నరసయ్య పిఏ సి ఎస్ డైరెక్టర్,పాపమొల్ల యాదగౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు, కొంతన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మగ్దుం పూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్,దంతన్ పల్లి,మాజీ సర్పంచ్, దుర్గేష్,తాజా మాజీ వార్డ్ సభ్యులు, బాసంపల్లి పోచగౌడ్  వంజరి కొండల్,కొవ్వూరి వెంకటేష్, ముయ్యడిసింహం,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,పంబాల సంతోష్,అలాగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,నాగేశ్వరరావు బాసంపల్లి రామాగౌడ్ , త్రినేష్ గౌడ్ రవినాయక్ నవీన్ అశోక్,అరిగే ముత్యాలు పి ఎం జి యువసేన సభ్యులు కళాశాల సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను కళాశాల తరుపున సన్మానించారు.

## నేరాల నియంత్రణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలి**

**- ర్యాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు**

**- జిల్లా ఎస్పీ : మహేష్ బి. గీతే**

**- వేములవాడ డివిజన్ పరిధి పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం**





వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి" అన్నారు. పెండింగ్ కేసులు,చార్జ్‌షీట్ల ప్రగతిని పరిశీలిస్తూ, దర్యాప్తులో నాణ్యత లోపించకుండా సాక్ష్యాధారాలు బలంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలిలి**

గ్రామాల్లో జరిగే ప్రతి చిన్న సంఘటన కూడా తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. "పట్టణాలు, గ్రామాలు నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి" అన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తం**

"సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాధితులు వెంటనే ఫిర్యాదు చేసేలా ప్రోత్సహించాలి" అని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని పోలీసు అధికారులకు సూచించారు.

**రోడ్డు భద్రతపై కఠిన చర్యలు**

జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, వాటి నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, మైనర్లు డ్రైవింగ్ చేసే వారు, ర్యాష్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలకు కారణమయ్యేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతరం వాహన తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ  స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్లు వీరప్రసాద్, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు,ఆర్ఐలు మధుకర్,రమేష్,యాదగిరి, ఎస్ఐలు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా శృంగేరి స్వామివారి యాత్ర

**- స్వామి దర్శనానికి హిందూ బంధువులందరూ తరలివచ్చి ఘనంగా స్వాగతం పలకాలి**

**- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- భాజపా పూర్వ జిల్లాధ్యక్షులు : ప్రతాప రామకృష్ణ**



వేములవాడ (ప్రశ్న న్యూస్)శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు ధర్మవిజయ యాత్రలో భాగంగా ఈ నెల 19వ తేదీన (ఆదివారం) వేములవాడకు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ,సనాతన ధర్మ పరిరక్షణకు శృంగేరి స్వామివారు,"దైవ సంబంధులు అయిన జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు వేములవాడకు రావడం వేములవాడ ప్రజల భాగ్యం. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని ఆహ్వానించి స్వాగతం పలకాలని" కోరారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, "సనాతన ధర్మ పరిరక్షకులైన స్వామి వారు శంకరా మఠం %-% అభినవ విద్యాతీర్థ సదనం బ్రాహ్మణ నిత్యాన్న సత్రం కుంభాభిషేక కార్యక్రమానికి విచ్చేస్తున్నారు. వారి అనుగ్రహ భాషణం వినడం మన జన్మజన్మల పుణ్యం.ఈ నేపథ్యంలో వేములవాడలోని మహిళలు, యువత, హిందూ భక్తులు అందరూ పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లిఖార్జున్,కోల కృష్ణస్వామి, బండ మల్లేశం, రుద్రంగి వెంకటేశం,సంటి మహేష్, బిల్లా కృష్ణ,గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి,సాయి,కటకం శ్రీనివాస్,అన్నం నర్సయ్య, నామాల శేఖర్,చిక్కుడు మల్లేశం,పిన్నింటి హన్మాండ్లు, జవ్వాజి శేఖర్,గుంటి కనకయ్య,మైలారం శ్రీనివాస్, రాజు,తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ జర్నలిస్టు రాజేష్

హైదరాబాద్( ప్రశ్న న్యూస్)రాజకీయం సమస్యల పై మేధో అక్షర మధనం చేస్తూ ప్రభుత్వాలకు ,ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత,ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని పోందేందుకు ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు రానే వచ్చాయి. బుధవారం ఉదయం నుంచే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎంతో కోలాహాలంగా జరిగింది.హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్. ప్రస్తుతం ట్రెజరర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఈసారి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. క్లబ్ సభ్యులకు సేవలందించడంతో పాటు క్లబ్ అభివృద్ధిలో ఎ.రాజేష్ తన వంతు కృషి చేశారు. రాజేష్ కు మద్దతుగా అనేక మంది సీనియర్ జర్నలిస్టులు నామినేషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు కె.విరహత్ అలి, ఆర్. రవికాంత్ రెడ్డి , డి. విజయకుమార్ రెడ్డి, వి.రమేష్, వైట్ల.రమేష్, శిగా శంకర్ , హరిప్రసాద్, సి.వనజ, అబ్దుల్ ,ఈ.జనార్ధన్ రెడ్డి, ఎ. శ్రీకాంత్ ,ఎ.పద్మావతి, ఎం. రమాదేవి, చిన్న పత్రికల సంఘం నాయకులు బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## సదానందం లాంటి నిబద్ధత కలిగిన న్యాయవాదులు సమాజానికి ఆదర్శం

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందంకు చల్మెడ ఘన సన్మానం**



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గుడిసె సదానందంను గురువారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ  "సదానందం వంటి నిబద్ధత కలిగిన న్యాయవాదులు సమాజానికి ఎంతో ఆదర్శం. వేములవాడ న్యాయవాదుల సంఘం ప్రజలకు మరింత న్యాయం అందించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి, సిరిగిరి రాంచందర్, గోలి మహేష్, జోగిని శంకర్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సత్తిరెడ్డి, నీరటి మల్లేశం, సందీప్, పందుల శ్రీనివాస్, ఆసద్, రాకేష్, రావికంటి, దేవరాజు, చింతపంటి సాయి, సుంకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 అక్టోబర్2025

## యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ ఎన్నిక

### నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి , గౌరవ అధ్యక్షుడిగా కల్లెం సంపత్











యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది యూనియన్ అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి ( ఆంధ్రజ్యోతి ), గౌరవ అధ్యక్షుడిగా కల్లెం సంపత్ ( సాక్షి ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కమిటీ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి( ఆంధ్రజ్యోతి) , కల్లెం సంపత్ ( సాక్షి ) లతోపాటు గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్ ( ఈనాడు ), రాగి సహదేవ్ ( గ్రేటర్ డిజిటల్ న్యూస్ పోస్ట్ ), కైరంకొండ నవీన్ కుమార్ ( యాదగిరి న్యూస్ ), రాగి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు . యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్ నమస్తే తెలంగాణ, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా సిహెచ్ శేఖర్ ( ప్రజాపక్షం ) , ఆకుల గిరిబాబు ( ఆంధ్రప్రభ ) , ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంత్ సోలాపూర్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ ( ప్రజాతంత్ర ) , సెక్రటరీ జనరల్ గా ఏలూరి విక్రమ్ ( ఈనాడు ), కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్ రెడ్డి , బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

## సిగ్మా హాస్పిటల్లో మృతిపై హాస్పిటల్ యాజమాన్యాన్ని విచారించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

**-కార్డియాలజీ నిపుణులు అనివార్య ం**
**కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదు**
**-ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**
**వైద్యాధికారిని డా స్రవంతి**



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా ,గురువారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది హాజరయ్యారు.కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు అతిక్రమిస్తే జైలు శిక్ష తప్పదు

**మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి**

**-జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల లోని పలు స్కానింగ్ సెంటర్లను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా, ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు, కనపడే విధంగా లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఏనుగంటి పాల్గొన్నారు.

# భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

**- బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి : చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**- ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు..?**

**- ఆలయ మూసివేతతో చిరు వ్యాపారుల జీవనోపాధి కరువు**

**- కాంక్రీటు కాదు...కృష్ణశిల రాతి కట్టడాలతోనే ఆలయాన్ని అభివృద్ధి చేయాలి**

**- మాజీ పార్లమెంటు సభ్యులు : బోయినపల్లి వినోద్‌కుమార్**





వేములవాడ (ప్రశ్న న్యూస్)దక్షిణ కాశీగా పేరు గాంచిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు. గురువారం వేములవాడ పట్టణంలో, ఆయన నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోచల్మెడ మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న వార్తలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.“భక్తులకు దేవుడి దర్శనం ఎల్ఈడీ స్క్రీన్ లేదా ప్రచార రథం ద్వారా చూపిస్తామని చెబుతున్నారు... ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా? ఇది ఏ విధమైన ఆలోచన?” అని ప్రశ్నించారు.భక్తుల మనోభావాలను గౌరవిస్తూ సమ్మక్క-సారక్క, మహాశివరాత్రి వంటి ప్రధాన జాతరల వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు.రాజన్న ఆలయం పరిసర ప్రాంతాల్లో 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారని, ఆలయం మూసివేస్తే వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు కష్టాల్లో పడతారని తెలిపారు.మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ“రాజన్న ఆలయం పురాతనమైంది. కాంక్రీటుతో కాకుండా కృష్ణశిలలతో రాతి కట్టడాల రూపంలో ఆలయ అభివృద్ధి జరగాలి,” అని సూచించారు.యాదాద్రి ఆలయాన్ని నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన కేసీఆర్ కృషి అందరికీ తెలుసని గుర్తుచేశారు.అలాగే ఆలయ విస్తరణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనే ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల భూసేకరణ జరిపిన విషయాన్ని వివరించారు.

**“ప్రస్తుత అభివృద్ధి ప్రణాళిక వ్యయం ఎంత?**

ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక వ్యయం ఎంతనో ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. ముందుగా భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలి ం క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు పూర్తి చేయాలి. గర్భగుడిలో పిల్లర్లు తీయడం వల్ల పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిది?” అని ప్రశ్నించారు.

**సమ్మక్క- సారమ్మ, శివరాత్రి తర్వాతే..**

సమ్మక్క- సారక్క జాతర,మహా శివరాత్రి జాతరల సమయంలో ఆలయానికి అధికంగా ఆదాయం సమకూరే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, అంటే మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు ప్రారంభించాలన్నారు. భక్తుల మనోభావాలను కాపాడుతూ స్వామివారి దర్శనం నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నిమ్మశెట్టి విజయ్,సిరిగిరి చందు,నరాల శేఖర్,జోగిని శంకర్,గోలి మహేష్,కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్,గోస్కుల రవి,కటకం మల్లేశం,గణేష్, వెంకట్ రెడ్డి,హింగే కుమార్, సందీప్,సాయి,రఫీ,గోపి, మధు,అరుణ్,తంపుల సుమన్,పసుల అంజి,అర్బన్ నాగుల రాము గౌడ్, రెహమాన్,సయ్యద్,రమేష్ రావు, ప్రతాప్‌పాల్గొన్నారు.

# మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాకబంది

**అర్ధరాత్రి నుండి మధ్యాహ్నం ఒంటిగంట నాకబంది**

**మొత్తం బలగాల మొహరింపు**

**ఏసీపీ నుండి కానిస్టేబుల్ వరకు**

**వాహనాల తనిఖీలు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నాకబంది ని నిర్వహించారు. గురువారం రాత్రి నుండి మరుసటి రోజు మధ్యాహ్నం వరకు నాక బంధిని నిర్వహించారు. ఇందులో మేడ్చల్ ఏసిపి తో పాటు ఇద్దరు ఇన్స్పెక్టర్లు ఇద్దరు ఎస్ఐలు , ఎస్సై ఏఎస్ఐ 44 మంది 51 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 192 వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో 25 మంది ఉల్లంఘనలకు పాల్పడినట్టు తెలిసింది. త్రిబుల్ రైడింగ్ ముగ్గురు, హెల్మెట్ లేని వారు 14 మంది, సరైన నెంబర్ లేనివారు 2, డి ఎల్ లేకుండా 6 గురు మొత్తం 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్లో ఉన్న 23 623 వేల రూపాయలను క్లియర్ చేశారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన

## మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మేడ్చల్ తహసిల్దార్ భూపాల్ సూచించారు. మేడ్చల్ తహసిల్దారు భూపాల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించాలి, ఈ చట్టం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు.
ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు, టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తలారి చందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గుప్తా అదే విధంగా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అజాం, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హర్యానా డీజీపీ కుల వివక్ష పురన్ కుమార్ ఆత్మహత్య కు దారి తీసింది

**పురన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన హర్యానా డీజీపీపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బహుజన సేన ఆర్గనైజేషన్ జిల్లాధ్యక్షులు : జింక శ్రీధర్ డిమాండ్**



వేములవాడ (ప్రశ్న న్యూస్)హర్యానా క్యాడర్‌లో సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి పురన్ కుమార్ ఆత్మహత్య ఘటనపై బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానా డీజీపీ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వేములవాడలోని బహుజన సేన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో జింక శ్రీధర్ మాట్లాడుతూ “పురన్ కుమార్ తన సుదీర్ఘ సేవల ద్వారా ప్రశంసలు పొందినప్పటికీ, దళిత సామాజిక వర్గానికి చెందిన ఆయనపై హర్యానా డీజీపీ కుల వివక్షతో మానసికంగా హింస కొనసాగించాడని భావించబడుతుంది. ఈ పరిస్థితిలో ఆయన తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు దారితీసింది”అని అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం ద్వారా సమాన హక్కులు పొందినప్పటికీ, నేటికీ కుల వివక్ష కారణంగా హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన దళితులపై కొనసాగుతున్న కులపరమైన వివక్షకు నిదర్శనం అని అన్నారు.
ఈ నేపథ్యంలో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వెంటనే డీజీపిని సస్పెండ్ చేసి, విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో బహుజన సేన కార్యకర్తలు ‘జస్టిస్ ఫర్ పురన్ కుమార్’ నినాదాలతో ఆందోళన చేపట్టారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 అక్టోబర్2025

# అమలా పాల్ ఏం చేసినా లాభం ఉండట్లేదు..!



ఒకప్పుడు కోలీవుడ్ లో సూపర్ ఫాంలో ఉన్న అమలా పాల్ డైరెక్టర్ విజయ్ తో పెళ్లి డైవర్స్ మ్యాటర్ తో అమ్మడి ఫాం పూర్తిగా కోల్పోయింది. ఇప్పుడంటే పెళ్లైన హీరోయిన్స్ కి డిమాండ్ తగ్గలేదు కానీ ఆమె డైవర్స్ తీసుకున్న టైం లో అది కూడా వివాదాలతో కూడిన డైవర్స్ చేసుకోవడం వల్ల అది ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసింది. పెళ్లికి ముందు స్టార్ ఛాన్స్ లు అందుకున్న అమలా పాల్ ఆఫ్టర్ డైవర్స్ అరకొర అవకాశాలే అందుకుంది. అయితే వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని వాడుకోవాలని చూసిన అమలా పాల్ తన మార్క్ చూపించడంలో వెనకబడింది. %ూశ్రీంశీ =ఝుం% – నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు అమలా పాల్ సెకండ్ ఇన్నింగ్స్ అంత సంతృప్తిగా లేదని చెప్పొచ్చు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆశించిన ఫలితాలను అందుకోలేదు. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అమలా పాల్ ఆకట్టుకునే ప్రయత్నం చేసినా అది కూడా వర్క్ అవుట్ అవలేదు. అంతకుముందు కుడి ఎడమైతే సీరీస్ తో పర్వాలేదు అనిపించుకున్న అమలా పాల్ రీసెంట్ గా కడవర్ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం తమిళ, హిందీ, మలయాళ భాషల్లో తనకు వచ్చిన అవకాశాలను చేస్తుంది అమ్మడు. %ూశ్రీంశీ =ఝుం% – ట్రెండీ టీజర్: 12%ష్ట ఖీఱఅశ్రీ% అయితే ఆత్మహత్యేనా? ఇక మరోపక్క తన ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేసే పనిలో ఉంది అమలా పాల్. ఆమె చేస్తున్న ఈ ఫోటో షూట్స్ వల్ల అమ్మడికి మంచి మైలేజ్ వస్తాయని అనుకున్నా అవి కూడా పెద్దగా అవకాశాలు తీసుకు రాలేకపోతున్నాయి. తెలుగులో అమలా పాల్ ని ఫాలో అయ్యే ఫ్యాన్స్ ఉన్నారు. టాలీవుడ్ లో చరణ్ తో ఒక సినిమా నాగ చైతన్యతో మరో సినిమా చేసిన అమలా పాల్ ఆ రెండు సినిమాలతోనే మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. తెలుగులో కొనసాగించే ఆలోచన లేని అమలా పాల్ తమిళ సినిమాలనే చేస్తూ వచ్చింది. పర్సనల్ లైఫ్ లో జరిగే విషయాల పట్ల కథానాయికల కెరీర్ ఎఫెక్ట్ అవుతుంది అని అమలా పాల్ లైఫ్ చూస్తే అర్ధమవుతుంది. ఇప్పటికీ ఆడియన్స్ లో తన ఐడెంటిటీని కాపాడుకునేందుకు అమలా పాల్ చాలా ప్రయత్నాలు చేస్తుంది కానీ అవేవి పెద్దగా లాభం చేయట్లేదు. అమలా పాల్ చేస్తున్న ఫోటో షూట్స్ అయితే ఆమె ఫాలోవర్స్ ని మాత్రం ఎంజాయ్ చేసేలా చేస్తున్నాయి. ఈ ఇయర్ మలయాళం లో రెండు సినిమాలు చేస్తున్న అమలా పాల్ సౌత్ లో మరిన్ని ఆఫర్స్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంది.

# కొత్త హీరో మూడోసారి 100 కోట్లు



కొత్త హీరో మూడోసారి 100 కోట్లు అందుకుంటాడా? ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. సౌత్ ఇండియన్ సినిమాలో ప్రస్తుతం సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. రొటీన్ కమర్షియల్ ఫార్మాట్‌లను పక్కనపెట్టి, యూత్‌కు కనెక్ట్ అయ్యే కంటెంట్‌తో వస్తున్న యంగ్ టాలెంట్స్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నారు. ఈ కొత్త వేవ్‌కు అతిపెద్ద ఉదాహరణ ప్రదీప్ రంగనాథన్. దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టి, అనుకోకుండా హీరోగా మారి, ఇప్పుడు కోలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా ఎదిగాడు. కేవలం రెండు సినిమాలతోనే వందల కోట్ల వసూళ్లు సాధించి, ఇప్పుడు మూడో సినిమాతో అరుదైన రికార్డుకు గురిపెట్టాడు. నార్త్ లో రూ.500 కోట్లు.. ఏఏ సినిమాలు వసూలు చేశాయంటే? ఈమధ్య కాలంలో ఏళ్లతరబడి కొనసాగుతున్న కొందరి హీరోలకు సైతం సాధ్యం కాని ఫీట్ కావడంతో ఇండస్ట్రీ మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. ప్రదీప్ పేరు దేశవ్యాప్తంగా పాపులర్ అవ్వడానికి కారణం 'లవ్ టుడే'. మొబైల్ ఫోన్ మార్చుకోవడం అనే సింపుల్, రిలేటబుల్ కాన్సెప్ట్‌తో నేటితరం యువతను ఆకట్టుకొని బ్లాక్‌బస్టర్ విజయం సాధించాడు. ఆ సినిమా ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి, ప్రదీప్‌ను ఓవర్‌నైట్ స్టార్‌ను చేసింది. అయితే, అతను లక్కుతో హిట్టు అందుకోలేదని 'డ్రాగన్'తో నిరూపించుకున్నాడు. ఆ సినిమాతో తన స్టార్‌డమ్‌ను పటిష్టం చేసుకోవడమే కాకుండా, వరుసగా రెండోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరి, తన బాక్సాఫీస్ స్టామినాను చాటి చెప్పాడు.

దీంతో ప్రదీప్ మార్కెట్ రేంజ్ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు అతని కెరీర్‌లో అత్యంత కీలకమైన 'డ్యూడ్' చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డబ్బున్న హీరోయిన్స్.. భర్తల కంటే వీళ్లకే ఎక్కువ ఆస్తి! ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. పండగ సీజన్‌లో విడుదలవుతున్న చిత్రాలన్నింటిలో 'డ్యూడ్'కే రికార్డు స్థాయిలో ఓపెనింగ్స్ వస్తాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే కచ్చితంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టాలి.

# వావ్ మేకప్ లేకుండా కూడా భలే క్యూట్‌గా ఉందే



ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వరుసగా హాట్ ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం సినిమాలు ఏమీ లేకున్నా కూడా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం మనం రెగ్యులర్ గా చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. ఆ ఫోటోలు చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. ఆ ఫోటోల్లో నభా నటేష్ మేకప్ లేకుండా ఉంది. మేకప్ లేకుండా చాలా మంది హీరోయిన్స్ ను కనీసం చూడలేం. వారు కూడా మినిమం మేకప్ లేకుండా బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపించరు. 'సలార్ 2' కంటే ముందే3' పని మొదలు నభా నటేష్ మాత్రం మేకప్ లేకుండా కూడా ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి భలే ఉందే అనే టాక్ ను సొంతం చేసుకుంది. హీరోయిన్ గా ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు చాలానే చూశాం.


కానీ ఇలా మేకప్ లేకుండా మాత్రం ఎప్పుడు చూడలేదు అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తో మెప్పించిన ముద్దుగుమ్మ నభా నటేష్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ లను దక్కించుకోవడంలో విఫలం అయ్యాయి. హీరోయిన్ గా ఇదే రేంజ్ లో అందాల ఫోటో షూట్ తో ఆకట్టుకుంటూ ఉంటే తప్పకుండా మళ్లీ సినిమాలతో ఈమె బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఒంపుసొంపులతో కవ్విస్తున్న వింక్ బ్యూటీ



వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ సినిమాలతో మెప్పించలేక పోతుంది. వచ్చిన ప్రతి ఆఫర్ కూడా నిరాశ పరుచుతూనే ఉంది. అయినా కూడా ఈ అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలు షేర్ చేయడంతో వార్తల్లో నిలిచి అందాల ఆరబోత విషయంలో చర్చనీయాంశంగా మారింది. ముద్దు గన్ను పేల్చి.. కన్ను గీటిన ఈ అమ్మడు అప్పటి నుండి ఇప్పటి వరకు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి స్కిన్ షో కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా ఆకట్టుకునే ఫిజిక్ తో మెప్పిస్తూ ఉంది. ప్రియా ప్రకాష్ వారియర్ అందాల ఆరబోతకు మరోసారి నెటిజన్స్ వావ్ అంటున్నారు.నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు చిరు నవ్వుతో సైడ్ కి చూస్తూ క్లీ వేజ్ షో తో స్కిన్ టోన్ డ్రెస్ లో ప్రియా ప్రకాష్ వారియర్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా ఉన్నా కూడా పాపం ముద్దుగుమ్మ కి లక్ కలిసి రావడం లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ వయసు తక్కువే. కనుక ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా హీరోయిన్ గా సత్తా చాటే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఒంపు సొంపులతో ఆకట్టుకునే ఈ అమ్మడికి ఈ ఫోటోలతో అయినా ఒకటి రెండు సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి.

# రెచ్చగొట్టే విధంగా అందాల 'ఖుషి'



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో పలు సినిమాల్లో సిరీస్ ల్లో నటించిన జాన్వీ సక్సెస్ దక్కించుకోకున్నా కూడా తన హాట్ ఫోటోలతో పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ వల్లే ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించే అవకాశం ను దక్కించుకున్న విషయం తెల్సిందే. అక్క దారిలోనే ఖుషి కపూర్ కూడా అందాల ఆరబోత చేయడం మొదలు పెట్టింది. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంటున్న ఖుషి కపూర్ ఈ మధ్య కాలంలో హీరోయిన్ గా మెల్ల మెల్లగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తోంది. అందుకు గాను ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది'సలార్ 2' కంటే ముందే '%ఖ+ఖీ% 3' పని మొదలు తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత తో అక్క జాన్వీ కపూర్ కి తక్కువేం కాదు అన్నట్లుగా చెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది అనిపిస్తుంది. అతిలోక సుందరి నట వారసురాలిగా ఖుషి కపూర్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ తో పాటు సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో వరుస ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు లేకపోలేదు అన్నట్లుగా మీడియా సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 17 అక్టోబర్2025

## మెడికల్ సీట్లు సాధించిన

## ఎస్ ఆర్ విద్యార్థులకు సన్మానం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) నీట్ 2025 లో ఉత్తమ ర్యాంకు సాధించి రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన హైదరాబాద్ విద్యార్థులను బుధవారం ఎ ఆర్ కళాశాల ప్రతినిధులు సన్మానించారు. హైదరాబాద్ మల్లంపేట ఎస్సార్ క్యాంపస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో 2023- 25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ ఎస్ ఆర్ కళాశాలల విభాగంలో రెగ్యులర్ ఇంటర్ తో పాటు నీట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 68 మంది ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. వీరిని ప్రత్యేకంగా ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డి సీఈవో సురేందర్ రెడ్డి నీట్ కోఆర్డినేటర్ సుధాకర్ డీజీఎం భగవాన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎలగందుల వరదారెడ్డి మాట్లాడుతూ నీటిలో ఉన్నతమైన కోచింగ్ తో పాటు సీనియర్ అధ్యాపకుల వివర్మాత్మక బోధన వారాంతపు పరీక్షలు, స్టడీ అవర్స్, విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్లే మంచి ర్యాంకులు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్స్, డీన్స్, ప్రిన్సిఫాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై 17న చలో రాజ్‌భవన్

## సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కమిటీ పిలుపు.



మేడ్చల్( ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్ పై ఈ నెల 17న చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఎం మేడ్చల్ మండల కార్యదర్శి ఎం నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సిపిఎం మేడ్చల్ మండల కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న చలో గవర్నర్ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు, బీసీ వర్గాలకు, సామాజిక శక్తులకు, సంస్థలకు, వ్యక్తులకు పిలుపు ఇవ్వడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నది, ఆ పార్టీ నాయకులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నద విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయని, కాబట్టి ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఎం మేడ్చల్ మండల కార్యదర్శి ఎం నరేష్ డిమాండ్ చేశారు.

## బీసీల హక్కులు,బీసీ ఐఖ్యత దిశగా బంద్ ను విజయవంతం చేద్దాం

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు :

## బత్తుల మహేందర్ యాదవ్ పిలుపు




వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రక్షించుకోవడమే ధ్యేయంగా తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదని, అవి బీసీల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వమే జారీ చేసిన జీవో నెం.9పై హైకోర్టు స్టే విధించడం, ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి తిరిగి వెనక్కి తీసుకోవడం బీసీలకు తీవ్రమైన ద్రోహమని మండిపడ్డారు.కోర్టులో నిలబడని జీవో తెచ్చి బీసీలను మోసం చేసిందని,మాధవరెడ్డి కేసులో రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వాదించడంలో విఫలమైందని, ఇది బీసీలను మోసం చేసే కుట్రలో భాగమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి, ద్వంద్వ వైఖరిని ఖండిస్తూ అన్ని పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్ కు అన్ని బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలపాలని, బంద్ ను ఘనవిజయం చేయాలని బత్తుల మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## నంది పురస్కార అవార్డు అందుకున్న మాజోజు నరసింహచారి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వారిచే శ్రీ మండలి వెంకట కృష్ణ రావు శతజయంతి 2025 -2026 అంతర్జాతీయ భాష సాహిత్య సంస్కృతి ఉత్సవాలు సందర్భంగా చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన కళామందిరం నందు మేడ్చల్ మల్కాజిగి జిల్లా కు చెందిన ఎమ్. నరసింహ చారి (సీనియర్ జర్నలిస్టు) సామాజిక సేవ, పత్రిక రంగంలో విశిష్టమైన కృషి చేసి నందుకు గాను బ్రహ్మశ్రీ మాజోజు నరసింహ చారికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం మరియు ప్రశంసా పత్రం 2025-2026ను ఇచ్చి సత్కరించారు . ఈ సందర్భంగా ఎమ్. ఎన్ చారి మాట్లాడుతూ ఈ మహానంది జాతీయ పురస్కారానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోఅద్దంకి నాగరాజు (జాతీయ యూత్ అధ్యక్షులుతెలుగు వెలుగు,)డాక్టర్ మండలి లక్ష్మణ బాబు(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుతెలుగు వెలుగు) ,డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య బతుకమ్మ తల్లి గ్రంథకర్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత (జాతీయ గౌరవాధ్యక్షులు తెలుగు వెలుగు)బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ (సరస్వతీ మాత ఉపాసకులు ప్రముఖ వాస్తు జ్యోతిష్య నిపుణులు)బండ కార్తికేయ రెడ్డి (మాజీ మేయర్ గ్రేటర్ హైదరాబాద్)బ్రహ్మశ్రీ డాక్టర్ వేములవాడ మదన్మోహన్ (రాష్ట్ర అధ్యక్షులు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తెలంగాణ)మన్నె నాగమల్లేశ్వరి (వ్యవస్థాపకులు)తారక కమ్మవారి కల్యాణ గంట రజిని రెడ్డి (ప్రముఖ నవల రచయిత్రి,)బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి (సినీ డైరెక్టర్ మరియు దర్శకులు)డాక్టర్ పోకూరి లక్ష్మణ చారి (హీరో, ఫిలిమ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే మహేశ్వరం)డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ (రాష్ట్ర అధ్యక్షులు తెలుగు వెలుగు,)తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విద్యలో కృషి - పట్టుదల ఎంతో అవసరం

### వేములవాడ సీనియర్ కోర్టు ఏజీపీ : బొడ్డు ప్రశాంత్ కుమార్

### ఎల్‌ఎల్‌ఎం కోర్సులో సీటు సాధించిన బీమా మహేష్ కు ఘన సన్మానం



వేములవాడ (ప్రశ్న న్యూస్)ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్‌ఎల్‌ఎం కోర్సుకు సీటు సాధించిన న్యాయవాది బీమా మహేష్ ను వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి పుప్పాల భానుకృష్ణ,న్యాయవాది హరికృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, “న్యాయవిద్యలో శ్రద్ధ,కృషి, పట్టుదల తప్పనిసరి అని,మహేష్ శ్రద్ధాసక్తులతో సీటు సాధించడం ఎంతో అభినందనీయమని,ఆయన భవిష్యత్తులో న్యాయ రంగంలో మంచి గుర్తింపు పొందుతారని ఆశిస్తున్నాను” అని, హర్షం వ్యక్తం చేసి,అభినందించారు.

# ‘ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు’- భారత విదేశాంగ క్లారిటీ



: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య బుధవారం ఎటువంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదని భారత విదేశాంగ శాఖ క్లారిటీ ఇచ్చింది. ట్రంప్, మోదీ బుధవారం అసలు ఫోన్ కాల్స్ చేసుకోలేదని వివరణ ఇచ్చింది. అక్టోబర్ 9న ఇద్దరు నాయకులు మాట్లాడుకున్నారని, గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడంపై ప్రధాని మోదీ ట్రంప్‌ను అభినందించారని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో అసలు ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య బుధవారం ఫోన్ కాల్ సంభాషణే జరగలేదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కుండబద్దలు కొట్టారు.“ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆఖరిసారి అక్టోబరు 9న ఫోన్ కాల్ మాట్లాడుకున్నారు. ఆ కాల్‌లో గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడంపై అధ్యక్షుడు ట్రంప్‌ను మోదీ అభినందించారు. అలాగే ఇరుదేశాల వాణిజ్య చర్చల్లో పురోగతిని కూడా సమీక్షించారు. ఆ తర్వాత వారిద్దరూ మాట్లాడుకోలేదు. ఏషియన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే సందర్శకుల జాబితాను తర్వాత ప్రకటిస్తాం. రష్యా నుంచి చమురు కొనుగోలుపై ఈ రోజే ప్రకటన విడుదల చేశాం. “ అని రణదీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై ట్రంప్ కొంతకాలంగా ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వైట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చమురు కొనుగోళ్లను భారత్ ఆపేస్తుందన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇంధన విధానంపై ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ తమకు భారత్ ఎప్పుడూ సన్నిహిత భాగస్వామేనని పేర్కొన్నారు. మోదీ తనకు మంచి స్నేహితుడని, తమ మధ్య గొప్ప బంధం ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోను ఒంటరి చేసే ప్రయత్నాల్లో ఇదో కీలక అడుగు అని స్పష్టం చేశారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై గురువారం భారత్ స్పందించింది. ఇంధన విషయంలో దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడటమే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. వీటి ఆధారంగానే తమ దిగుమతి విధానాలు ఉంటాయని పేర్కొంది. అమెరికా విషయానికొస్తే చమురు దిగుమతి పెంచడానికి ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నామని, గత దశాబ్దం కాలంలో చాలా పురోగతి కనిపించిందని వెల్లడించింది. అస్థిర ఇంధన పరిస్థితుల్లో భారత వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా వ్యవహరించడమే తమ ప్రాధాన్యత అని నొక్కి చెప్పింది. భారత దిగుమతి విధానాలు పూర్తిగా ఆ లక్ష్యంపై ఆధాపడి ఉంటాయని కుండబద్దలు కొట్టింది. స్థిరమైన ఇంధన ధరలు, సురక్షిత సరఫరాలే భారత ఇంధన విధానం తాలుక రెండు ముఖ్య లక్ష్యాలని పేర్కొంది. వాణిజ్యం, మానవతా సహాయం కోసం అఫ్గాన్‌లో భారత్ నిర్వహిస్తున్న టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి దౌత్య కార్యాలయానికి మరికొద్ది రోజుల్లో అప్ గ్రేడ్ చేయనుందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. 2021లో అమెరికా సైన్యం వైదొలగడంతో అఫ్గాన్‌ను తాలిబన్లు వశపరుచుకున్నారు. ఆ సమయంలో అఫ్గాన్‌లో భారత్ తన రాయబార కార్యాలయంతో పాటు కాన్సులేట్ లను మూసివేసి, 2022లో అఫ్గాన్‌లో టెక్నికల్ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల అఫ్గాన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీ, భారత విదేశాంగ మంత్రి మధ్య జరిగిన భేటీలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ క్రమంలో అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని భారత సాంకేతిక మిషన్ ను రాయబార కార్యాలయం హోదాకు అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఇరువురు నేతలు ప్రకటించారు. ఇదే విషయంపై రణధీర్ జైస్వాల్ మరోసారి క్లారిటీ ఇచ్చారు.

# లాలూకు రాహుల్ ఫోన్ కాల్- సీట్ల పంపకాలపై చర్చ- ఇండియా కూటమిలో ఏం జరుగుతోంది?





తొలివిడత పోల్ జరిగే స్థానాల్లో సీట్ల సర్దుబాటుపై డిస్కషన్- ఆర్‌జేడీ బలంగా ఉన్న స్థానాలను ఇచ్చేది లేదంటున్న లాలూ- తొలి విడత నామినేషన్లకు మిగిలింది ఒక్కరోజే: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై విపక్ష ఇండియా (మహాఘట్‌బంధన్) కూటమిలో ప్రతిష్టంభన నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం కీలక పరిణామం జరిగింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు నేరుగా రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు ఫోన్ కాల్ చేసి మాట్లాడారు. విపక్ష పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారాన్ని వీలైనంత త్వరగా కొలిక్కి తెచ్చేందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై వారు చర్చించారు.

తొలి విడత పోలింగ్ జరిగే స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు మరొక రోజు (అక్టోబరు 17 వరకే) గడువు ఉంది. ఈ నేపథ్యంలో తొలివిడత పోల్ జరగనున్న సీట్ల పంపకాలను పూర్తి చేసుకొని, అభ్యర్థులను ప్రకటించాల్సిన అవసరంపై డిస్కషన్ జరిగింది. పార్టీలవారీగా కేటాయించే సీట్ల సంఖ్య, బలాబలాల ఆధారంగా పార్టీలకు స్థానాల కేటాయింపు అనే అంశాలపైనా రాహుల్, ఖర్గే, లాలూ చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఇండియా కూటమికి పెద్దదిక్కుగా ఉన్న కాంగ్రెస్, ఆర్‌జేడీలు ఐక్యంగా కలిసి నడవాల్సిన ఆవశ్యకతపైనా వారు మాట్లాడుకున్నట్లు సమాచారం. ఈ ముగ్గురు విపక్ష అగ్రనేతల ఫోన్ కాల్ సంభాషణ వివరాలు ఇంకా అధికారికంగా బయటికి రాలేదు. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్‌కు 52 సీట్లే ఇస్తామని ఆర్‌జేడీ తొలుత ప్రతిపాదించింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేసి 19 చోట్లే గెలిచిందనే విషయాన్ని గుర్తు చేసింది. కానీ తాము ప్రస్తుతం రాష్ట్రంలో బలంగా ఉన్నామని కాంగ్రెస్ వాదించింది. కనీసం 61 సీట్లను తమకు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఈ అంశంపై రాష్ట్రస్థాయి ఆర్‌జేడీ, కాంగ్రెస్ నేతల మధ్య చర్చలు జరిగాయి. అయితే అవి అనుకున్న ఫలితాన్ని సాధించలేదు. సీట్ల పంపకాలపై ఇరుపార్టీల మధ్య సయోధ్య కుదరలేదు. చివరకు కాంగ్రెస్, ఆర్‌జేడీ అగ్రనేతలు రంగంలోకి దిగి దీనిపై చర్చలు జరిపినట్లు తెలిసింది. దీంతో కాంగ్రెస్‌కు 61 సీట్లు ఇచ్చేందుకు ఆర్‌జేడీ అంగీకరించిందని అంటున్నారు. కానీ కహల్‌గావ్, నర్కాతియాగంజ్, వాసాలీగంజ్, చైన్‌పుర్, బచ్వారా అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్‌కు ఇచ్చేది లేదని ఆర్‌జేడీ తేల్చి చెప్పిందని చెబుతున్నారు.

మొత్తం మీద విపక్ష ఇండియా కూటమిలో మెజారిటీ సీట్లను ఆర్‌జేడీ దక్కించుకోవడం దాదాపు ఖాయమైంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ 144 స్థానాల్లో పోటీ చేసి, 75 చోట్ల విజయఢంకా మోగించింది. ఈసారి ఆర్‌జేడీకి 75 కంటే కాస్త తక్కువగా సీట్లు దక్కొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. కాంగ్రెస్ 61 సీట్లు, ఆర్‌జేడీ 70-75 సీట్లు మినహా మిగతా వాటిని వామపక్షాలు, వీఐపీ పార్టీల మధ్య పంచనున్నారు.ఇండియా కూటమిలో సీట్ల పంపకాల వ్యవహారం కొలిక్కి రాకముందే బుధవారం(అక్టోబరు 15న) రాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ రాఘోపుర్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ వేసిన కొన్ని గంటల్లోనే ఈ లిస్ట్‌ను కాంగ్రెస్ రిలీజ్ చేయడం గమనార్హం. మరోవైపు రాబ్రీదేవి నివాసంలో పలువురు ఆర్‌జేడీ అభ్యర్థులకు పార్టీ చిహ్నాలను లాలూ ప్రసాద్ యాదవ్ పంపిణీ చేశారనే వార్తలు వచ్చాయి. అయితే తేజస్వి యాదవ్ దిల్లీలో రాహుల్‌గాంధీతో భేటీ అయి, పాట్నాకు తిరిగొచ్చాక ఆర్‌జేడీ అభ్యర్థులకు లాలూ పంపిణీ చేసిన పార్టీ చిహ్నాలను వెనక్కి తీసుకున్నారని తెలిసింది. తాజాగా లాలూకు రాహుల్, ఖర్గే కాల్ చేసి మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దేందుకు యత్నించారు.

## ఆంధ్రప్రదేశ్ పర్యటనపై ప్రధాని మోదీ హర్షం

### -పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడి



అమరావతి (ప్రశ్న న్యూస్)తన ఆంధ్రప్రదేశ్ పర్యటన ఎంతో సంతృప్తికరంగా, ఆనందంగా ముగిసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఏపీ అనేది స్వాభిమాన సంస్కృతికి, విజ్ఞానం, ఆవిష్కరణలకు కేంద్రబిందువని ఆయన కొనియాడారు. రాష్ట్ర పర్యటన ముగిసిన అనంతరం, తన అనుభవాలను సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో పంచుకున్నారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వేగాన్ని, సామర్థ్యాన్ని నేడు ప్రపంచం గమనిస్తోందని ఆయన తన పోస్టులో ప్రస్తావించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు ప్రధాని తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పరిశ్రమలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పౌరుల సాధికారతకు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం గర్వంగా ఉందని మోదీ అన్నారు. తన పర్యటనలో భాగంగా శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామివారి ఆశీస్సులు అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం కర్నూలు శివారులోని నన్నూరులో నిర్వహించిన 'జీఎస్టీ బచత్ సభ'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మురుగు నీటితో పండిన కూరగాయలు

- మూసీ పరివాహక ప్రాంతాలలో మురుగు నీటితో ఆకుకూరలు, కూరగాయల సాగు
- ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న కలిషిత నీటితో పండిన కూరగాయలు. ఆకుకూరలు, పండ్లు
- కూరగాయల్లో బహిర్గతమైన ప్రమాధకర విషతుల్య అవశేషాలు
- జనావాసాలు పెరగడంతో చెరువులు కబ్జాలకు గురై మిగిలిన ఆ కొద్ది నీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారడం
- మురుగుతో పండిన పంటలను నిషేధించాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రస్తుత పరిస్థితుల్లో డబ్బు సంపాదనే ముఖ్యంగా అన్ని రంగాలలో ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టి మోసపూరిత వ్యాపారాలతో కోట్లకు పడగలెత్తుతున్నారు. దీంతో రకరకాల కల్తీలు రాజ్యమేలుచున్నాయి. త్రాగేనీరు, పీల్చేగాలి, తినే ఆహారం అంతా కల్తీమయమే. మార్కెట్లలలో చూడడానికి తాజాగా ఎంతో ఆకర్శనీయంగా ఉన్న పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు కూడా విషతుల్యమనే సంగతి తెలిసి జనాలు నోరెళ్ళబెడుతున్నారు. ఈ పంటలన్ని మురుగునీటితో పండించినవే కావడం గమనార్హం. ముఖ్యంగా మూసీ పరివాక ప్రాంతాలలో ప్రవహించే కలిషిత మురుగు నీటితో కూరగాయలు, ఆకుకూరల పంటలను సాగు చేస్తుండగా



ఈ పంటల నుండి వచ్చే కూరగాయలు, ఆకుకూరలను నగర వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో విక్రయిస్తుండడం గమనార్హం. మూసీ కలిషిత మురుగు నీటితో సాగు చేసే కూరగాయలు, ఆకుకూరలలో అర్సెనిక్, లెడ్, క్యాడ్మియం వంటి ప్రమాధకర రసాయణల అవశేషాలు ఉన్నట్లు పలు పరిశోధనల వల్ల తేటతెల్లమైంది. ఇలాంటి రసాయణ అవశేషాలు ఉన్న కూరగాయలు ఆకుకూరలు తింటే భయకరమైన రోగాల భారిన పడే ప్రమాధం ఉందని వైద్యారోగ్యశాఖ హెచ్చరిస్తుంది. అయితే మురుగు నీటితో సాగు చేసే పంటలపై గతంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పందించినను సంభందిత అధికారుల్లో చలనం రాకపోవడం గమనార్హం

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా..**

కలిషిత మురుగు నీటితో సాగు చేసిన కూరగాయలు ఆకుకూరలను మార్కెట్లలోకి రాకుండ చూడాల్సిన భాద్యత అధికారులపై ఉంది కాని సంబందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ప్జల ప్రాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. కలిషిత నీటితో సాగు చేయబడుచున్న కూరగాయలు,ఆకుకూరలలో భయకర విష పదార్థాల అవశేషాలు ఉన్నట్లు పలు అధ్యయనాల పలితాల వెల్లడిస్తున్నాయి. వీటివల్ల క్యాంసర్ తో పాటు చర్మ వ్యాధుల ముప్పు పెరిగిపోతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నీటి కాలుష్యానికి కారణాలు..**

జనాభ పెరగడం, గ్రామీన ప్రాంతాల నుండి పట్టణాలకు వలసలు పెరగడంతో పట్టణాలలో చెరువులు,కుంటలు కబ్జాకు గురికావడంతో మంచినీటి వనరులు కుచించుకు పోవడంతో మిగిలిన ఆ కొద్ది పాటి చెరువులు, కుంటల చుట్టు జనావాసాలు, పరిశ్రమలు పుట్టుకు రావడంతో నీటి కాలుష్య పెరిగిపోతుంది. జనావాసాలు పెరిగి పోవడంతో వ్యర్థాలను విచ్చల విడిగా చరువులు కంటల్లో పడవేయడంతో నీటివనరులు విషతుల్యమై కాలుష్య కాసారాలుగా మారడంతో భూగర్బ జలాలు పూర్తిస్థాయిలో కలిషితమై, పరివాహక ప్రాంతాల లోని పంటలన్ని నిసారంగా మారి వాటి నుండి వచ్చే ఆహారాన్ని తీసుకోవడంతో ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జల వనరులను రక్షించుకునే భాద్యత ప్రజలపైనే ఉందని, నీటి కాలుష్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే మురుగు నీటితో కూరగాయలు, ఆకుకూరల సాగును నిరోధించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు



ఓయూ (ప్రశ్న న్యూస్)ఈనెల 18 వ తేదీన జరిగే బిసి బంద్ కు మద్దతు గా కాంగ్రెస్ పార్టీ వారి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో బిసి జేఏసి నేతలు ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ హైదరాబాద్ లో వారిని కలిసి బంద్ కు మద్దతు కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఈనెల 18 న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించినందుకువారికి బిసి జేఏసి తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రేవంత్‌కు అగ్నిపరీక్ష

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ జోరు పెంచింది. అధికారంలో ఉన్నాం కాబటి తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. హస్తం పార్టీకి ఇది సామాన్య పోరు కాదు, స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టకు సంబంధించిన యుద్ధరేఖగా రూపుదిద్దుకుంది. పార్టీ అంతర్గత విభేధాలు, అసంతృప్తిని కట్టడి చేసిన రేవంత్ ఈ ఎన్నికను నాయకత్వ సమర్థతకు నిదర్శనంగా చూపించాలని భావిస్తున్నారు.

**కాంగ్రెస్ ధీమా.. అయినా ఒత్తిడి**

రేవంత్‌రెడ్డి "ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుస్తాం" అన్న ధీమాలో ఉన్నా, పార్టీ లోపల కొంత అనిశ్చితి స్పష్టంగా ఉంది. ఆయన రాజకీయ చాణక్యంతో తాత్కాలికంగా విభేదాలను అణగదొక్కారు. కానీ ఓటమి సంభవిస్తే, ఆ అసంతృప్తులు మళ్లీ తలెత్తే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఫలితం ప్రతికూలంగా వస్తే, దానిని ఆధారంగా చేసుకుని అంతర్గత వర్గాలు రేవంత్ నాయకత్వంపై ప్రశ్నలు లేపే సూచనలు ఉన్నాయి.

**స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..**

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్‌రెడ్డికి ధైర్యం రాలేదని



రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించగలిగితే మాత్రమే ఆయన రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు మార్గం సుగమమవుతుందని భావిస్తున్నారు. వీటిలో రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ పరికరంగా ఉపయోగించే వ్యూహం కూడా దృష్టిలో పెట్టుకున్నారు.

**అధికారం, ఎంఐఎం మద్దతు, బీసీ కార్డు..**

ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపింది. అదే సమయంలో ఎంఐఎం పార్టీ పూర్తి సహకారం ఇవ్వడం కాంగ్రెస్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తోంది. "బీసీ ప్లస్ ముస్లిం మైనారిటీ కాంబినేషన్ ప్లస్ అధికారం" అనే రేవంత్ వ్యూహం జూబ్లీహిల్స్‌లో ఎన్నికా సమీకరణాన్ని మార్చగలదని ఆయన విశ్వసిస్తున్నారు. ఈ రెండు వర్గాలు చురుకుగా మద్దతిస్తే వైపు కాంగ్రెస్‌కే లాభమని పార్టీ అంచనా.

**ప్రతిపక్షాల పరిస్థితి**

బీఆర్ఎస్ ఇప్పటికే తన అభ్యర్థిని ప్రకటించినా, ఆ అభ్యర్థికి పెద్దగా ప్రజా స్పందన లభించకపోవడంతో ఆ పార్టీ యంత్రాంగం నిశ్శబ్దంగా ఉంది. భాజపా మరింత ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్ల, తమ వద్ద బలమైన నాయకత్వం లేకపోవడానికే సంకేతమని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. ఈ రెండు పార్టీలు మౌనంగా ఉండటమే కాంగ్రెస్‌కు దూకుడు పెంచే అంశంగా మారింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధిస్తే రేవంత్‌రెడ్డి నాయకత్వం మరింత బలపడుతుంది. అదే ఓటమి వస్తే అంతర్గత వ్యతిరేక శక్తులు తిరిగి మేల్కొని, ఆయన అధికార కుర్చీని సవాలు చేసే అవకాశం ఉంది. అందుకే ఈ ఉపఎన్నిక ఫలితం కేవలం నియోజకవర్గ స్థాయి వ్యవహారం కాదు రాష్ట్ర కాంగ్రెస్ భవిష్యత్తును నిర్ణయించే మలుపు. జూబ్లీహిల్స్ ఓటు రేవంత్‌రెడ్డి వ్యక్తిగత నాయకత్వంపై ప్రజా తీర్పుగా మారబోతోంది. గెలిస్తే ఆయనకు కొత్త ఆరంభం, ఓడితే పార్టీ దిశను సవాలు చేసే మలుపు.

## దీపావళి సందర్భం గా దుకాణదారులకు పలు సూచనలు చేసిన ఎస్ ఐ కళ్యాణి



ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ షాప్ యజమానులందరికీ అగ్ని ప్రమాద నియంత్రణ, నిబంధనలు, చట్టపరమైన నిబంధనలను పాటించవలసినది గా తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై కళ్యాణి మాట్లాడుతూ చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్నవారు మాత్రం టపాకాయలు అమ్మవచ్చుని నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు మొదలైన వాటికి సురక్షిత దూరంలో ఉండవలెను. ఎలేక్ట్రిసిటి, ఫైర్ డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకోవాలి. 18 సంవత్సరాల లోపు చిన్నారులకు పటాకులు అమ్మరాదు. దుకాణంలో మంటల నియంత్రణ పరికరాలు అంటే (ఇసుక బకెట్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, నీటి వనరు మొదలైనవి) తప్పనిసరిగా ఉంచవలెను పై సూచనలను పాటించని పక్షంలో లైసెన్స్ రద్దు, స్టాక్ స్వాధీనం, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ ఐ కళ్యాణి తెలిపారు.

## గొల్లపెల్లి తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

### -భూ భారతి ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలి

### -జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ డివిజన్ పై జలమండలి అధికారుల నిర్లక్ష్యం

-ఫిర్యాదు చేసిన స్పందించని డీజిఎం,జిఎం

-రహదారులపై నెలల కొద్ది పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని మేనేజర్

-డీజీఎం జిఎం నిర్లక్ష్యంతో లజలమండలిలో నిత్యం సమస్యలే

-ఏసీ గదులకే పరిమితమైన ఉన్నత అధికారులు, చర్యలు తీసుకోవడంలో విఫలమైన ఎండి

తార్నాక (ప్రశ్న న్యూస్)తార్నాక జలమండలి పరిధిలో అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోంది. రహదారిపై మురుగునీరు ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. సాక్షాత్ గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్య వహిస్తున్న తార్నాక డివిజన్ పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంటే అధికారుల నిర్లక్ష్యం పై ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే తార్నాక చౌరస్తా లో ఉన్న డెక్కన్ హోటల్ నిర్వహణ ప్రారంభం కావడంతో హోటల్లో ఉన్న చెత్తాచెదారం డ్రైనేజీ పైపుల ద్వారా పంపుతున్నారని దానితో నిత్యం డ్రైనేజీ పొంగి విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తుందని అక్కడి నుండి వెళ్లే పాదాచారులకు వాహనాదారులకు అనేక ఇక్కట్లు కలుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఈ డ్రైనేజీ మురికి నీరు ప్రవహించి తార్నాక




లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన ఫారెన్ హాస్టల్ ముందు మురిగినీరు చేరి చిన్న కుంటల మారి ఎప్పుడు దుర్గంధం వ్యాపిస్తుందని విదేశీ విద్యార్థులు నివసించే హాస్టల్ వద్ద 24 గంటలు మురుగు కంపు కొడుతుంటే జలమండలి అధికారులు ఎందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు మండిపడుతున్నారు. తార్నాక జలమండలి అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలో హోటల్ వ్యర్థాలు చేరి భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని హోటల్ యజమాని పెద్ద పైపులైన్ ఏర్పాటు చేసుకోవాలని గతంలో అధికారులు సూచించిన హోటల్ యజమాని లెక్క చేయలేదని అయిన అధికారులు చర్యలు




తీసుకోకుండా మౌనం వహించడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దుర్గంధం వల్ల క్రిమి కీటకాలు వ్యాపించి అక్కడి నుండి వెళ్లే పాదాచార్లకు వాహనాదారులకు గొంతు నొప్పులు ఏర్పడుతున్నాయని దీనిపై వెంటనే స్థానిక డిప్యూటీ మేయర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జలమండలి డీజీఎం, జిఎంలు విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోడ్లపై డ్రైనేజీ ఏరులై పారుతున్న అసలు వాళ్లు పట్టించుకోవడంలేదని ఇంత బాధ్యతారహిత్యంగా ఉన్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండిని కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588